జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

మంగళవారం | 31 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ప్రజావాణిలో ఒక 100 ఎని మిది దరఖాస్తులు**



*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి)*

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల నుక్షుణ్ణంగాపరిశీలించితక్షణమే వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబందిత అధి కారులను రాజర్షి షా ఆదేశిం చారు.ప్రజావాణి సందర్భంగా

మిగతా 2 లో...




**ధన, ప్రాణ రక్షణలో సఫలీకృతం**

**ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు**

**మత్తుపదార్థాల నియంత్రణపై ఉక్కు పాదం**

**విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

### ప్రజలతో మమేకమయ్యాం..

# జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాం

*నిర్మల్ టౌన్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)*

ఏడాది పాలనలో ఎన్నో సమస్యలను, ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం, వాటన్నింటినీ అధిగమించాం, పోలీసుల విధులకే పరిమితం కాకుండా ప్రజల కనీస అవసరాలు, ఇబ్బందులు, పరిష్కారాలు తదితర అంశాలపై దృష్టి సారించడంతో ప్రజల్లో భాగమయ్యాం, కుటుంబాల్లో తలెత్తిన చిన్నచిన్న సమస్యలతో విడిపోయిన కుటుంబాలను ఏకం చేసాం, నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనేనినాదంతోముందుకువెళ్లిజిల్లాలోప్రశాంతవాతావరణంనెలకొల్పగలిగామనిజిల్లాఎస్పీజానకిషర్మిలఅన్నారు.అల్లర్లకు నిలయమైన నిర్మల్ జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్ప గలిగామని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. 2024లో గణపతి, దుర్గ నవరాత్రి ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలలో ఎలాంటి సమస్య తలెత్తకుండా కార్యక్రమాలను నిర్వహించగలిగామని అన్నారు. దిలావర్ పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని గ్రామస్తులు చేపట్టిన

మిగతా 2 లో...

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**జిల్లాఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

**నూతన సంవత్సర వేడుకలు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండరాదు**

**డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తం గా 30 ప్రత్యేక తనిఖీ కేంద్రాలు**

**మాదకద్రవ్యాలకు దూరంగా వేడుకలను నిర్వహించు కోవాలి**

**యువత మద్యం సేవించి వా హనాల నడిపితే కఠిన చర్యలు**



*ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి)*

రానున్న 2025 నూతన సంవ త్సర వేడుకలను జిల్లావ్యాప్తం గా సంతోషాల నడుమ, ప్రశాం త వాతావరణంలో నిర్వహిం చుకోవాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పలు సూచనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా అర్ధరాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా బృం దాలు ఏర్పాటు చేసి నిరంత రంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహి స్తూ అప్రమత్తంగా ఉండడం జరుగుతుందని తెలియజేశా రు. ఎలాంటి అత్యవసర సమ యంలో నైనా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్ర జలకు సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇతరుల కు ఇబ్బందిని కలగజేయకుం డా నూతన సంవత్సర వేడుక లను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు కొన్ని నిబంధనలు సూచించారు. నూతన సంవత్స ర వేడు కలను ఏర్పాటు చేసు కునే కార్యక్రమాలు రాత్రి 12 30 గంటల

మిగతా 2 లో...

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**



*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి)*

గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధి కారులను ఆదేశించారు. సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ కా ర్యాలయ ఛాంబర్ లో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజ ల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. గాదిగూడ మం డలం సిద్వం గ్రామానికి చెందిన లక్ష్మి బాయి తనకి త్రి ఫెజ్ కరెంట్, బోరెవెల్ మంజూరు చేయించాలని, నార్నూర్ మం డలం నార్నూర్ గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ తనకి కార్ లోన్ కలిపించాలని, ఉట్నూర్ మండలం మారుతీగూడ గ్రా మానికి

మిగతా 2 లో...

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**– మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



*నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):*

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికిని చెందిన కాల్వ సుగుణ పుట్టుకతో దివ్యాంగురాలిని అయిన తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇల్లు కట్టుకొని నివసిస్తున్నానని, కొంత మంది అకారణంగా తనపై దాడి చేసి కొట్టడం జరిగిందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ పట్టణానికి చెందిన మహంకాళి అశోక్ పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ గీతా అధ్యయన మండలి దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేశామని, ఈ ఆలయాన్ని రిజిస్ట్రేషన్ చేయించి దూపదీప నైవేద్యాలను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సింగపూర్

మిగతా 2 లో...

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి... )

వరకు పూర్తి కావాలి, తర్వాత కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు.డిసెంబర్ 31న డీజేలకు, అధికంగా శబ్దం చేసే సౌండ్ సిస్టంలకు అనుమతులు లేవని నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.యువత మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, అదేవిధంగా రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, బైక్ రేసింగ్ లాంటి వాటికి పాల్పడరాదని అన్నారు.నూతన సంవత్సర వేడుకులలో నిషేదిత డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారివల్ల ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే సంరక్షకుల పైన కేసులు నమోదవుతాయని తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఇబ్బంది పెట్టినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో, ప్రభుత్వ స్థలాలలో మద్యం సేవించినట్లయితే సంబంధిత కేసులు నమోదు అవుతాయని సూచించారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయాలలో మూసివేసి, మైనర్లకు మద్యం అమ్మకూడదని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయినా నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరికి, పోలీసు సిబ్బందికి, అధికారులకు రానున్న 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, సూచించిన నియమ నిబంధనలను అధిక్రమించినట్లయితే చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరూ పోలీసు వ్యవస్థకు సహకరించి పైన పేర్కొన్న నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు.

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి... )

సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఆర్జిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిశీలించి పరిష్కరించాలని, ఆదేశించారు. ఈ సందర్భంగా 108 వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు



(మొదటి పేజీ తరువాయి... )

చెందిన రుక్మబాయ్ బోరింగ్ రిపేర్ చేయించాలని కోరారు. పింఛన్, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబందించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్థులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ వసంతరావు, ఏపీవో పి వి టి జి మెస్రం మనోహర్, ఐసిడిఎస్సి ఉమాదేవి, మేనేజర్ లింగు, జేడీమ్ నాగభూషణం, డీ పీవో ప్రవీణ్ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమయ్యాం..

# జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాం

(మొదటి పేజీ తరువాయి... )

ఆందోళన ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా నిరోధించగలిగామని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ సహకారాలతో ప్రశాంత వాతావరణంలో ఏడాది కాలం పాటు తమ పాలనను కొనసాగించినట్లు తెలిపారు.

### ధన,ప్రాణ రక్షణలో సఫలీకృతులం

జిల్లా ప్రజల ధన, ప్రాణ రక్షణలో జిల్లా పోలీసు యంత్రాంగం సఫలీకృతం అయ్యిందని ఎస్పీ వివరించారు. అనేక కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకునేందుకు చేసిన ప్రయత్నాలను సకాలంలో సంఘటనా స్థలాలకు చేరుకొని వారి ప్రాణాలను రక్షించగలిగామని అన్నారు. ధనం పోతే మళ్లీ సంపాదించుకోవచ్చు, కానీ ప్రాణం పోతే తిరిగి రాదనే విషయంలో పోలీసు యంత్రాంగం చురుకుగా పని చేసిందని స్పష్టం చేశారు. కడెం, సోన్, బాసర, భైంసా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆత్మహత్యలకు ప్రయత్నించిన కొందరిని రక్షించామని తెలిపారు. బాసర గోదావరిపై తరచుగా జరుగుతున్న ఆత్మహత్యలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు గోదావరి వంతెనపై పోలీసు పికెట్ ఏర్పాటు చేయడంతో పాటు వంతెన రక్షణ గోడల ఎత్తును పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలపై స్పందించి దత్తత తీసుకున్నట్లు తెలిపారు. వారానికోసారి విద్యార్థులను కలుస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నట్లు తెలిపారు.

### మత్తు పదార్థాలపై ఉక్కు పాదం

జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణపై ఉక్కు పాదం మోపినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కడెం మండలం మంగళ్ సింగ్ తండాలో సుమారు 70 లక్షల రూపాయల విలువైన గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేసినట్లు వివరించారు. వాహనాల తనిఖీలలో పోలీసు జాగిలాలను వినియోగించి గంజాయిని నియంత్రించినట్లు తెలిపారు.

### నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ముందుకు వెళ్లడంతో ప్రజలు తమను పూర్తిస్థాయిలో విశ్వసించారని ఎస్పీ జానకి షర్మిల వివరించారు. దీంతో జిల్లాలో ఏ మూలలో ఎలాంటి సంఘటనలు జరిగిన క్షణాల్లో తమకు సమాచారం అందించారని వివరించారు. ప్రజల పట్ల చూపిన విశ్వాసనీయత వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు.ఏదేని సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన వరికి తగిన న్యాయం జరిగే విధంగా స్పందించడం, అనుమానాస్పద వ్యక్తులు, రౌడీ షీటర్ల పై కేసులు నమోదు చేయడం గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అక్రమ గొలుసుకట్టు వ్యాపారలపై, మటక, గుట్కాల నియంత్రణ తదితర కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో చేరువయ్యామని స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందించడం వల్ల తాము అనుకున్న లక్ష్యాలను సాధించ గలిగామని ఎస్పీ వివరించారు. ఇదే ఒరవాడితో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు



(మొదటి పేజీ తరువాయి... )

గ్రామానికి చెందిన గోలేటి సుమన్, గోలేటి మధులు గ్రామ శివారులోని తమ సొంత భూమి ఎస్.ఆర్.పి.-2, 2ఎ ఓపెన్ కాస్ట్ల ఏర్పాటులో ముంపుకు గురైందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆదివాసి నాయక్ కోడ్ సేవా సంఘం ప్రతినిధి ఎస్. రాజేష్ తన దరఖాస్తులో మందమర్రి మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంత పరిధిలో గల భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ విషయమై తగు విచారణ జరిపి భూములను కాపాడాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన తులా మధుసూదన్‌రావు మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ ప్రజలు తమ వాడలో రోడ్డును ఆక్రమించి గోడను నిర్మించారని, దీనితో రాకపోకలకు, అంబులెన్స్, ఫైర్ ఇంజన్ రావడానికి దారి లేదని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాలబస్తేకి చెందిన గంధం విజయ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ది నేషనల్ అంబేద్కర్ సేన ప్రతినిధులు తమ దరఖాస్తులో మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని, మందమరిలో పత్తి కొనుగోలు కేంద్రం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బిల్లం చంద్రలీల తనకు స్థలం ఉందని, ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం కింద దరఖాస్తు చేసుకున్నానని, సర్వేలో తన వివరాలు తీసుకోలేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ కడెం కెనాల్ జన్నారం మండలంలోని 22వ డిస్ట్రిబ్యూటరీ నుండి తిమ్మాపూర్, రాంపూర్ గ్రామాలకు వచ్చే నీరు సింగరాయిపేట చెరువులోనికి వెళ్తే తూమును పగలగొట్టి అక్రమంగా పైపు వేయడం వలన రావడం లేదని, ఈ విషయమై తగు చర్యలు తీసుకొని రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### కన్నెపల్లి ఎస్ఐ గంగారాం



*బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)*

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని కన్నెపల్లి ఎస్ఐ గంగారాం హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



*రామకృష్ణాపూర్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):*

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగుల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మేడపట్ల సతీష్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భాగంగా అర్హులైన దివ్యాంగులను గుర్తించేందుకు ప్రత్యేకంగా సర్వే చేపట్టి అర్హులైన దివ్యాంగులకు ఇల్లు నిర్మించుకునేందుకు ఆరు లక్షల రూపాయల ఆర్థిక సాహాయం చేయాలన్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాలు లేని దివ్యంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, పెళ్లితో సంబంధం లేకుండా దివ్యాంగులకు ప్రత్యేక కుటుంబంగ భావించి వారికి ఇందిరమ్మ ఇళ్లను, రేషన్ కార్డులను అందించాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రుణాల ఎంపికలో ఐదు శాతం యూనిట్లను దివ్యాంగుల కేటాయించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని, దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మేడపట్ల సతీష్, ప్రధాన కార్యదర్శి గట్టు భాగ్యలక్షి, రమణి, తిరుపతి, సత్యవతి, లక్షి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలి





**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి )**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెల వేతనాలు పెంచాలి

**నిర్మల్ టౌన్ డిసెంబర్,30(ప్రజాజ్యోతి )**

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గత 10 రోజుల నుండి సమ్మె చేసి ఈరోజు కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల గత 6నెల నుండి పెండింగ్ వేతనాలు, 5నెల బిల్లు విడుదల చేయాలని, కోడిగ్రుడ్ల బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని వేతనాలు కూడ కేంద్రం చెల్లించే వాటా ఒకసారి రాష్ట్ర వాటా ఒకసారి చెల్లింపులు చెయ్యకుండా ఓకే సారి పూర్తి వేతనం చెల్లించేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాపితంగా జరుగుతుందని. అదేవిధంగా ఈ జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను గుర్తించి మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ20/- ఇవ్వాలని కోడిగుడ్లకు అధనంగా బడ్జెట్ను కేటాయించాలని. వయస్సుపైబడి రిటైర్డ్ అవుతున్న కార్మికులందరికి రూ॥ 3 లక్షలు రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇవ్వాలని. కనీస వేతనం రూ26000/-లు చెల్లించాలని. పథకం ప్రైవేటీకరణ ఆపాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని. సి.ఎం. ఎన్నికల మెనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రకటించిన రూ॥ 10.000/- వేతనం వెంటనే చెల్లించాలని. ఇతర సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన నెలకు 10వేల రూ వేతనం పెంచుతూ GO అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా అధ్యక్షులు భారత్ బాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కే.రాధా, ఉపాధ్యక్షులు, లక్ష్మీ గంగాధర్ సహాయ కార్యదర్శి విజయ, శంకరమ్మ, సతవ్వ ఎస్కే, భాను, రాజమణి, మంగ, మండల సహాయ కార్యదర్శులు పద్మ, లింగవ్వ, మంజుల, దాంబాయ్, తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలోని పలు కేజీబీవిలను సందర్శించిన జిల్లా విద్యాధికారి





**నిర్మల్ టౌన్ డిసెంబర్,30(ప్రజాజ్యోతి )**

నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్, కుంటాల, కుబీర్ మండలాల్లో గల కేజీబీవీలను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తనిఖీ చేసి పరిశీలించారు. నర్సాపూర్, మండలంలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాలను, కేజీబీవిని తనిఖీ చేసి, ఉపాధ్యాయులతో, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతీరోజు పాఠశాలకు రావాలని, చక్కగా పాఠాలు వినాలని వారికి తెలియజేశారు. కేజీబీవీ నర్సాపూర్ లో బోధనేతర సిబ్బంది, వంట సిబ్బందితో మాట్లాడారు. చక్కగా వంట చేసి, మెనూ ప్రకారం అన్నీ పదార్థాలను నాణ్యతగా అందించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతోనూ తరగతుల విషయం గూర్చి చర్చించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ బోధన సౌకర్యము, చక్కటి భోజనం, విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, అధికారులు సహకారం అందించాలని, మండల విద్యాధికారి కిషన్ రావు కి సూచించారు. విద్యార్థులు కూడా ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు, సిబ్బందికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల విద్యాధికారులు, విజయ్ కుమార్, ముత్యం, ప్రత్యమ్నాయ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన అంగన్వాడీ కార్యకర్తలకు సన్మానం

**బెజ్జూర్ డిసెంబర్30(ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రంలో ఇటివలే పదవి విరమణ చేసిన అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం అంగన్వాడీ టీచర్లు, ఆయాల. ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాలు చేసి వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ కరుణ , అంగన్వాడీ టీచర్, ఆయాలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి )**



ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తుదారుల వివరాలు ఆన్ లైన్ లో లభ్యంగా లేనట్లయితే, ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ సర్వేలో తమ పేర్లు లేనివారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాని ఎడల తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన రశీదు జిరాక్స్ కాపీని దరఖాస్తునకు జత చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంపీడీవో కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకై పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా అధికారుల నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి )**

జిల్లా అధికారుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం గౌరవ అధ్యక్షులుగా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ను, అధ్యక్షులుగా జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ ను, జిల్లా అధికారులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహ అధ్యక్షులుగా జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం ను ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మి (DRDO) అశోక్ కుమార్ (EE R&B), సుదర్శన్ (AD, S&LR) లను, జనరల్ సెక్రటరీగా కిరణ్ కుమార్ (పౌరసరఫరాల అధికారి ), జాయింట్ సెక్రెటరీలుగా శ్రీనివాస్ (డిపిఓ ), నరసింహారెడ్డి ( పరిశ్రమల డిఎం), రాంగోపాల్ (లీడ్ బ్యాంకు మేనేజర్) లను, ట్రెజరర్ గా అంబాజీ (గిరిజన అభివృద్ధి అధికారి ), పబ్లిసిటీ సెక్రటరీగా విష్ణువర్ధన్ (డిపిఆర్ఓ ) ను, ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పలువురు నిరుద్యోగులకు ఉద్యోగాలు







**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి )**

ఉద్యోగ మేళా ద్వారా పలువురు నిరుద్యోగులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సీతారాం స్పిన్నర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో పలువురు నిరుద్యోగులకు ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు దాదాపు 100 మంది హాజరు కాగా, 60 మంది ఉద్యోగాలకు దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. 22 మందిని తక్షణమే వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసి, 37 మంది దరఖాస్తులను పరిశీలించవలసి ఉన్నదని, ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉట్నూర్ డిఎస్పీ బదిలీ

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 30, ( ప్రజా జ్యోతి )**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు డిఎస్పి నాగేందర్ బది లీ అయ్యారు. ఆయన స్థానం లో అదనపు ఎస్పి గా ఐపీఎస్ అధికారి కాజల్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జా రీ చేసింది. ఈ ఉత్తర్వులు సో మవారం సాయంత్రం ప్రభు త్వం జారీ చేసింది.

## కళాకారులకు,సమాజసేవులకు ఉత్తమ సేవ పురస్కారాలు అందజేత



**నిర్మల్ టౌన్ డిసెంబర్,30(ప్రజాజ్యోతి)**

స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు నిర్మల్ కంటి దవఖాన వారి సౌజన్యంతో పాటే మాప్రాణం సంగీత అకాడమీ వారు ఉత్తమ సేవ పురస్కారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్సిలింగన్నమాట్లాడుతూ నిర్మల్ జిల్లా కవులకు కళాకారులకు పెట్టి నీళ్లు, మరింత సహకారం ప్రోత్సాహం అందిస్తే నిర్మల్ జిల్లాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే సత్తా ఉందని మునుముందు ఇలాంటి అవార్డు కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు మాట్లాడుతూ వైద్యులను న్యాయవాదులను కవులను కళాకారులను ఈ విధంగా సన్మానించుకోవడం చాలా సంతోషకరమని, ముఖ్యంగా అమెరికాలో నివసిస్తూ దేశానికి సేవ చేయాలన్న ఆలోచనతో శాంతినికేతన్ వికలాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షులు పన్నెల జనార్ధన్ ను కళా రత్న పురస్కారంతో సన్మానించుకోవడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అవార్డు గ్రహీతలు డాక్టర్ వేణుగోపాలకృష్ణ, డాక్టర్ రామకృష్ణ, న్యాయవాది శుభకరన్, టీవి న్జివోస్ అధ్యక్షులు ప్రభాకర్, జానపద కళాకారుడు రేలారే రేలా రవి, నటులు ఎర్రరవి, మోహన్, శోభ, ఇన్స్టా ఫేమ్ గోపి, లవ్ ఫెయిల్యూర్ సాంగ్స్ రచయిత మనోహర్, కవి యాత్ర అధ్యక్షులు కారం శంకర్ లకు ఉత్తమ సేవ పురస్కారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెనిగారపు చిన్నయ్య గురుస్వామి, నిర్మల్ కళా సాహితీ అధ్యక్షులు నవీద్ నూరాని, వేణు వర్మ, రాజ్ కుమార్ వర్మ, చేనిగరపు నాగరాజు, శ్రీకాంత్ స్వామి, కవిత, బన్నీ పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య




**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)**

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య హెచ్చరించారు . సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కు టుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు ని రంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సర్కిల్ పోలీసు అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

## వివరాల సమర్పణకు రేపుతుది గడువు



**జన్నారం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

జన్నారం మండలంలోని పోన్కల్ అనుబంధ జువ్విగూడలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగింది. సోమవారం గ్రామంలో అంగన్వాడి టీచర్ శ్యామల ఇందిరమ్మ ఇండ్ల సర్వేను చేపట్టారు. ఇందిరమ్మ యాపులో వచ్చిన పేర్ల ఆధారంగా ఆమె వారి ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలను సేకరించారు. మంగళవారం సర్వేకు తుది గడువని, ప్రజలు పూర్తి వివరాలు ఇవ్వాలని ఈవో రాహుల్ కోరారు.

## సీఎం కార్యాలయం నుండి పిలుపుతో హుటాహుటిన హైదరాబాద్ కు కంది

### ముఖ్యమంత్రితో కంది శ్రీనివాస రెడ్డి భేటీ

### అసెంబ్లీలో కలిసిన కంది

### ముఖ్యమంత్రి ఛాంబర్ లో మూడుగంటలకు పైగా చర్చలు

### ఆదిలాబాద్ రాజకీయాలపై, అభివృద్ధిపై కీలక చర్చలు

### జనవరిలో ముఖ్యమంత్రి ద్వారా శుభవార్తలు వింటారు

### కంది శ్రీనివాసరెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి సోమవారం కలిశారు. అసెంబ్లీలోని ముఖ్య మంత్రి కార్యాలయంలో మూడు గంటలకు పైగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క లతో కలిసి ఆదిలాబాద్ కు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. ఆదిలాబాద్ కు సంబంధించిన అభివృద్ధి పనులు, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ పైనా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఆహ్వానం మేరకు సోమవారం హుటాహుటిన ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వచ్చిన కంది శ్రీనివాసరెడ్డి సీ ఎం ను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డిని ఆత్మీయంగా పలకరించడంతో పాటు దిశానిర్దేశం చేశారు. కందిని ఆత్మీయంగా పలకరించి అభినందించారు. ఆదిలాబాద్ లో పార్టీ ప్రగతికి పునరంకితం కావడం పట్ల ప్రశంసించారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై దిశా నిర్దేశం చేశారు. సీఎంతో భేటీ నేపథ్యంలో జనవరిలో ఆదిలాబాద్ కు సంబంధించి అనేక శుభవార్తలు ముఖ్యమంత్రి ద్వారా వింటారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ఆదిలాబాద్ అభివృద్ధి సాధ్యమని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి అనేక ముఖ్యమైన అంశాలు చర్చించడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి ఆశీస్సులతో ఆదిలా బాద్ ను ముందువరుసలో నిలుపుతామన్నారు.

## జంగుబాయి ఉత్సవాలను విజయవంతం చేయండి

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి)**



ఆదివాసీల ఆరాధ్య దైవం రాయితాడ్ జంగుబాయి ఉత్స వాలను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో జంగు బాయి దేవ స్థానం నిర్వహణ కమిటీ సభ్యులు, ఆదివాసీ సంఘాల నాయకులతో కలసి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ పుష్య మాసాన్ని పురస్కరించుకొని ఆదివాసీలు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో, పవిత్రతో రాయితాడ్ జంగుబాయిను ప్రతి ఏడాది దర్శించుకుంటారని తెలిపారు. జనవరి 2 తేదీన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమేరీ మండలం కోటపరండోలి గ్రామంలో జంగుబాయి ఉత్సవాలు ప్రారంభ మవుతాయని, ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంగుబాయి దేవస్థానం చైర్మన్ శ్యాంరావు, గౌరవ అధ్యక్షుడు కొడప జాకు, సలహాదారులు మరప బాజీరావ్, సమన్వయ కర్తలు తుమ్రం ప్రభ, వెట్టి భూమేష్, దొడంద మాజీ సర్పంచ్ తుమ్రం నాగు, రామారావ్ కటోడ, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కొడప నగేష్, పుర్క బాపురావ్, మల్కు పటేల్, ఆదివాసీ పెద్దలు, ఆదివాసీ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### బెల్లంపల్లి రూరల్ సీఐ అబ్దులుద్దీన్

**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)**



న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని బెల్లంపల్లి రూరల్ సీఐ అబ్దులుద్దీన్ హెచ్చరించారు . సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని రూలర్ పోలీసు అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### సిఐ కుమారస్వామి




**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)**

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని తాండూరు సిఐ కుమారస్వామి హెచ్చరించారు . సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సర్కిల్ పోలీసు అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగవద్దు: ఎస్ఐ

**జన్నారం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి న్యూస్)**

జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ హెచ్చరించారు. నూతన సంవత్సరం నేపథ్యంలో మద్యం తాగి వాహనాలు నడుపవద్దని ప్రజలకు సూచించారు. మండలంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు వాహనాలను నిరంతరం తనిఖీ చేస్తారని, డీజేల వినియోగానికి అనుమతి లేదని వెల్లడించారు.



# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత





## బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్

బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ గారి ఆదేశాలతో మంచిర్యాల డిసిపి పర్యవేక్షణలో సోమవారం రోజున బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని రడగాంబాల బస్తి లో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రూరల్ సీఐ, సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో బాగంగా తనిఖీలు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను 2 ఆటోలను సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ....నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని,★యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో పరిశీలించారు.కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్,వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్ , తాళ్ళగురిజాల ఎస్సై రమేష్ మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### మాదారం ఎస్సై సౌజన్య



బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని మాదారం ఎస్సై సౌజన్య హెచ్చరించారు . సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు .

## ప్రభుత్వ ఆయుష్ హెల్త్ వెల్నెస్ యోగ సెంటర్. గురుడుపేట.



కౌటాల:డిసెంబర్ –30 (ప్రజా జ్యోతి )

కొమురంభీం జిల్లా కౌటాల మండలం. ఆదివారం బెల్లంపల్లిలో నిర్వహించిన జాతీయ స్థాయి యోగ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన ప్రభుత్వ ఆయుష్ హెల్త్ వెల్నెస్ యోగ సెంటర్ గురుడుపేట్ లో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులు, బాలికల విభాగంలో ప్రథమ స్థానం దాసరి ధార్మిక, ద్వితీయ స్థానం నీకాడే యశ్విత, బాలుర విభాగం జూనియర్ ,సబ్ జూనియర్ బట్టి అఖిల్ సింగ్ ప్రథమ స్థానం, నమేవార్ నాగచైతన్య ప్రథమ స్థానం, సాధించి స్వర్ణ ,రజత పథకాలను కైవసం చేసుకున్నారు . వారిని గురుడుపేట్ మాజీ సర్పంచ్ సునంద బ్రహ్మయ్య, అభినందించారు. యోగ గురువు దాసరి వినోద్ మాట్లాడుతూ యువత నిత్య జీవితంలో యోగాను అలవర్చుకున్నట్లయితే చెడు మార్గంలో (నశా,నిషా గంజాయి లాంటి వాటి జోలికి)వెళ్లకుండా నవ సమాజ నిర్మాణానికి తోడు అవుతారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో యోగ సభ్యులు మల్లా గౌడ్, సంతోష్, ఆనంద్, సాయిరాం, ఉదయ్, మహిళ యోగ ఇన్స్పెక్టర్ రోజా, వంశీ కృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి: వాంకిడి సిఐ సత్యనారాయణ

వాంకిడి, డిసెంబర్30 (ప్రజా జ్యోతి )

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వాంకిడి సీఐ సత్యనారాయణ సోమవారం తెలిపారు. డిసెంబర్ 31న వాంకిడి మండలంలో పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని, సాయంత్రం 7గంటలకు నుండి 20మంది పోలీస్ సిబ్బందితో కలసి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ప్రధాన రహదారుల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించేవాళ్లు ఇంట్లోనే మద్యం సేవించాలని తెలిపారు.యువకులు త్రిబుల్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ర్యాష్ డ్రైవింగ్ వంటివి చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డుపై కేకులు కోయడం, డిజె లు పెట్టి డ్యాన్సులు చెస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మిషన్ భగీరథ నీరు, కరెంటు అందక ఇబ్బందులు పడుతున్నరు ఎనోలి

వాంకిడి, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి )



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని పాటగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎనాలి, కొలాంగూడ గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రాకపోవడంతో తాగునీటికీ గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేసి జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాకు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, చేతి పంపులు కూడా చెడిపోయి వాటి ద్వారా కూడా నీరు సక్రమంగా రావడం లేదని తెలిపారు. గత ఎనిమిది నెలల క్రితం మార్చి 28 తేదీన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ వచ్చి మా గ్రామం నీటి సమస్యను పరిశీలించి భీంపూర్ గ్రామంలో ఒక హెచ్పి మోటర్ బిగించారు. దానికి కరెంట్ సరఫరా కావాలంటే మరొక ట్రాన్స్ ఫార్మర్ కావాలని మిషన్ భగీరథ అధికారులు చెప్పినారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ స్పందించి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసి రెండు రోజులలో గ్రామంలో నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీటిడిఏ వైస్ ప్రెసిడెంట్ సీడాం పగ్గు, సిడం.గజ్జు, సిడం,జైతు, సిడం.భీంరావు, అన్నిగా,మారుతి సీపీఎం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, కోట.శ్రీనివాస్.జిల్లా నాయకులు.కార్తీక్.రాజేందర్ ఆనంద్ కుమార్ ఉన్నారు.

## అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, 30( ప్రజా జ్యోతి )




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ అన్నారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వామ పక్షాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలి. సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచనలను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లుగా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ గొడిసెల కార్తీక్ టికనంద్, క్రిష్ణమాచారి సిపిఐ ఎంనాయకులు తిరుపతి రమ్య తదితరులు పాల్గొన్నారు.